# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

30-7-2014

## జియోనిస్టు ఇజ్రాయెల్ గాజా మీద దాడి చేసి పాలస్తీనీయులను ఊచకోత కోయడాన్ని ఖండించండి !

## పాలస్తీనా విముక్తి కోసం వీరోచితంగా పోరాడుతున్న పాలస్తీనా ప్రజల జాతి విముక్తి పోరాటాన్ని ఎత్తిపట్టండి !!

జియోనిస్టు ఇజ్రాయెల్ గాజా మీద దూకుడుగా దాడిచేసి పిల్లలు, ముసలివారితో సహా 1200 మంది పాలస్తీనీయులను ఊచకోత కోయడాన్ని సి.పి.ఐ.(మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. గాజా మీద దుర్మార్గమైన ఆర్థిక దిగ్బంధాన్నీ, ఇజ్రాయెల్ మిలటరీ దాడులను వెంటనే ఆపివేయాల్సిందిగా డిమాండ్ చేస్తోంది. అనన్య త్యాగాలతో పాలస్తీనీయులు సాగిస్తున్న సాయుధ ప్రతిఘటనను కేంద్ర కమిటీ అభినందిస్తోంది.

అన్ని పాలస్తీనా భూభాగాలను కలుపుతూ ఒక జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని హమాస్, ఆల్‌ఫతాలు ఇటీవల చేసుకున్న ఒప్పందాన్ని ఖాతరు చేయకుండా ఈ ఇజ్రాయెల్ దాడి కొనసాగుతోంది. అరబ్ ప్రపంచంలో కొనసాగుతున్న అనైక్యత, షియా, సున్నీ తెగల మధ్య కొనసాగుతున్న విద్వేషాలు సిరియా, ఇరాక్‌ల మధ్య ఘర్షణ రూపాన్ని తీసుకుంటున్న నేపథ్యాన్నీ ఉపయోగించుకొని ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు కొనసాగిస్తోంది. పశ్చిమాసియాలో అమెరికా సామ్రాజ్యవాదానికి జూనియర్ పార్టనర్‌గా ఉండి, అమెరికా మరియు యూరోపియన్ సామ్రాజ్యవాద శక్తుల మద్దతును ఇజ్రాయెల్ పొందుతోంది.

పాలస్తీనా ప్రజల డిమాండ్లను సమర్థిస్తున్నామంటూ, అదే సమయంలో ఇజ్రాయెల్‌తో సంబంధాల్ని కూడా బలోపేతం చేసుకుంటూ పార్లమెంటులో ప్రభుత్వం తరఫు నుంచి విదేశాంగమంత్రి సుష్మా స్వరాజ్ ఒక ద్వంద్వ వైఖరితో కూడిన ప్రకటన చేసింది. ఈ విధమైన ప్రకటనలు ఇజ్రాయెల్ దాడికి బహిరంగ మద్దతునూ, పాలస్తీనా ప్రజల పోరాటాన్ని తూట్లు పొడిచేందుకూ తోడ్పడతాయి. జనరల్‌గా భారత పాలకవర్గాలు ఇజ్రాయెల్‌కి అనుకూలురే అయినప్పటికీ, ముఖ్యంగా నేటి బిజెపి నాయకత్వంలోని బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు ముఠా, ముస్లిం వ్యతిరేక దురహంకార, విస్తరణవాద ఇజ్రాయెల్‌కు సైద్ధాంతికంగా అత్యంతసమీప బంధువు. భారతదేశం ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాల్ని నెరపుతోంది. ఇజ్రాయెల్ నుండి మిలటరీ ఉపకరణాల్ని పెద్దయెత్తున దిగుమతి చేసుకుంటోంది. 'ఇస్లామిక్ టెర్రరిజాన్నీ' మరియు 'మావోయిస్టుల' నాయకత్వంలో జరుగుతున్న విప్లవ పోరాటాన్నీ దెబ్బతీయాలనే పథకంతో నిత్యం ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న జాయింట్ సైనిక ఎక్సర్‌సైజులు, భారత సైన్యానికీ, పోలీస్‌కు ఇజ్రాయెల్ శిక్షణ నివ్వటం, గూఢచార సమాచార సేకరణలో నైపుణ్యాన్ని సంపాదించటం వీటిలో భాగమే. మొన్నటిదాకా ఇజ్రాయెల్‌తో ఆర్థిక, దౌత్యపరమైన సన్నిహిత సంబంధాల్ని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్.డి.ఏ. ప్రభుత్వం ఇజ్రాయెల్ చర్యల్ని ఖండించలేదంటూ గొంతు చించుకుంటోంది.

అన్ని విప్లవ మరియు ప్రజాతంత్ర సంస్థలూ, పీడిత జాతులు, మైనారిటీ మతాల మరియు ముస్లిం సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన స్వేచ్ఛను కోరే శాంతికాముక ప్రజలూ మరియు మన దేశ ప్రజలంతా పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా నిలబడి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న ఇజ్రాయెల్ అనుకూల విధానాన్ని గట్టిగా వ్యతిరేకించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని దేశాలకు చెందినమావోయిస్టు విప్లవ సంస్థలూ, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలూ, జాతి విముక్తి పోరాట సంస్థలూ, స్వేచ్ఛను కోరే శాంతికాముక ప్రజలంతా ముక్తకంఠంతో సమైక్యంగా ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకించాల్సిందిగా, పాలస్తీనా ప్రజల న్యాయమైన పోరాటాన్నిసమర్థించాల్సిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

Abhay

**(అభయ్)**

**అధికార ప్రతినిధి, కేంద్ర కమిటీ,**

**సీపీఐ (మావోయిస్టు)**